# అతడి ధోరణి ★ ★

కీ. శే. పూడిపెద్ది వెంకటరమణయ్య ●

అతడు : గుద్దు మానిందంటే నాకేం— మాన లేదంటే నాకేం? మీ కవరో నాకు తెలీదు మీరు గుద్దులు తిన్నట్టు బొత్తిగా తెలీదు-ఆ కోపం మీద నా ఏమిటి నా మీదకి చెయ్యెత్తుతున్నారు?

మాది విజయనగరం నా పేరు మీరు విన్నే ఉంటారు-నేనొక పెద్ద ఇనాందారుణ్ణి.

ఆఁ! మరి చెప్పకండి ఎవడో ఒకడు గావడం ఇనాం అంటూ ఉండడమూను-దసరాకి ఇనాం పండుగకి ఇనాం-ఉద్యోగులకి బదిలీ అయితే ఇనాం మాట్లాడితే ఇనాం-ఇనాంతో ఇల్లు గుల్లయిపోతూంది. ఇక మమ్మల్ని పీడించుకో తినకండి ఇనాంకోసం.

అది కాదండ.

మరేమిటండీ.

రాబోయే బోర్డు ఎలక్షన్ లలో.

బోడియొలక సానులో బొక్కి పిల్లి సానులో మాకు తెలీదు-మా మేనత్త కొడుకు సంసారమంతా సానులకే పెట్టేసు-దయచెయ్యండి ఆ పాటి రసికు లిక్కడెవ్వరూ లేరు.

అది కాదయ్యా-స్థానిక స్వపరిపాలన.

లోకలిసాలు చేమిటయ్యా లోకలిజోటన్న మాట ఉంది గాని-ఏ సలుపయినా పోటయినా వైద్యుడు దగ్గరకు పోవాలి గాని ఇక్కడేమిటి.

పోనీ జిల్లాబోర్డు తెలుసునా?

ఆఁ! తెలియకేమి జిల్లాబోర్డీ, తాలూకా బోర్డీ అంతా తెలుసును. దానికి మేమేం చేస్తాం?

ఓటు చేస్తారు.

మాటలు తిన్నగా రానీవయ్యా, జీతబత్తాలు క్రింద జిల్లాలూ తాలూకాలూ మేసేసే ఓటు చెయ్యాలి గాని దాన్ని మాకేమయ్యా--- ఏమో ఓటు చేసుకుంటారో గట్టి చేసుకుంటారో మాకేం.

వినండయ్యా-తొందరపడక-నేను ఆ బోర్డు కొక కాండిడేటిని.

బోడికి కాంతి తేటే కాదు సాక్షాత్సూర్య భగవానుడు దవే కావచ్చు బట్టతల బోడయితే కావలసినంత కాంతి తేటూను.

అది కాదయ్యా-కాకపోతే పోనీ.

దానికోసం నేను నిలబడుతున్నాను.

నిలబడ్డం కాదు ఒంటికాలుమీద తపస్సె చెయ్యి-నీకు మోహం ఉంటే అలా చేస్తావు దానితో నాకేం ప్రసక్తి ఉంది.

ఇదేమిటో నీకు బోధపడలేదు-కాస్త శాంతంగా అరుగుమీద కూర్చోండి-మీకు బోధపడేటట్టు చెప్తాను-ఇప్పుడు మనకు బళ్ళూ ఆసుపత్రులూ, రోడ్లూ.

మా కెవరి బళ్ళూ అక్కరలేదూ రైతువాళ్లు వెట్టేంట్లు కడతారు- ఆ మాట కదపాలో ఉటుం గించి రానుకుంటాం, ఆశుపత్రులేమిటి జ్ఞానపత్రి-మాకా అలవాటులు లేవు-రోళ్ళూ రోకళ్ళూ మాకేం జరూరు లేదు.

ఈ సదుపాయాలన్ని చేసే 'బాడీ' ఉంది. బాడీ ఉంటే కాళ్ళదకన్నే పోతాం.

దానిలో నాలాటివాడికి మెంబరుషిప్పిస్తే మీలాటివాళ్ళకు లాభం.

ఏ షిప్పిస్తే నాకేం-మెంబరుషిప్ప కాకపోతే కొబ్బరిచిప్పే రానిస్తూ-ఎవడి నొసటున్నే. రాసి ఉందో అది రాకతప్పదు-మాకే లాభాలూ వద్దూ.

అది కాదయ్యా, బోర్డు పెత్తనం తగినవాళ్ళ చేతులో పడాలి.

బోడి పెత్తనం ఎవరి చేతులో ఉన్నా ఒకటే. క్రియాశూన్యుడయేక ఎందుకయ్యా ఈ బోడి పెత్తనాలు.

వినండి చెబతాను మీ కింతకంటె బోధపడేటట్టు లేదు-ముడిముక్కలేవో బ్రీఫ్‌గా చెప్తాను.

బీ పేమిటీ? చెప్పెయ్యడం ఏమిటి, ఇదంతకు గుడ్డులు తిన్నావు కదూ అందుకే అలాటిమాట లాడుతున్నావు.

అదికాదు మహాప్రభూ! అన్నిటికీ బెదరం చేసి నన్ను వేధిస్తున్నావేమిటి కాస్త తాళి ప్పవయ్యా! వచ్చేనెల తొమ్మిదో తేదిని మా ఊళ్ళో అనగా విజయనగరంలో పోల్ కావాలి-ముందుగా మీరు మా బసకు వస్తే మా ఏజంటు మిమ్మల్ని బూతుకు తీసికెళతాడు-లోపలకు మీ కొక్కరే వెళతారు-వాళ్లొక కాగితం ఇస్తారు కూడ దాని మీద అచ్చులో నా పేరుంటుంది దాని కెదురుగా ఇంటూ పెడతారు-మీ పని అంతే-అది అప్పుడు మీ ఆఫీసరు కిచ్చేస్తారు-ఇది విధానం- అందరూ పోత్సేస్తారు.

ఆ పైని కేహాశుద్ధి చేస్తారు- బాగుందయ్యా తొమ్మిన్లో తారీకు పోలి కావాలేమిటి-ఏజంటో రావడమేమిటి, బూతుకు వెళ్ళడమేమిటి దాన్ని మీ పేరున ఎదురుగా ఇంట్లో పెట్టడమేమిటి? మరే పెళ్లాచిక్లో ఒప్పచెప్పడం ఏమిటి-ఇదంతా అందరూ పోత్సేడం ఏమిటి? నీకేం మతుంటా లేదా? ఏ అడుదాన్నో ఎటువెటి డబ్బులాగడాని కిదో ఉపాయమా?

అయితే ఉండవయ్యా! తెలుగులో చెప్తాను.

స్థానిక స్వపరిపాలనము తెలుసునా?

స్థానికంగా స్వకీయము యుగిన పరిపాలనం-అది ఇంటావిడ గే.

అంగులో సభ్యత్వం కోపం వస్తే సభ్యత్వం లేదు అసభ్యతా లేదూ నోటికొచ్చిన మాటా చేతికొచ్చిన......

నే సభ్యర్థిని.

అందరి బ్రతుకంటూ అలాగే ఉన్నాయి కాదూ ఎవడైనా అంతే ఈ డాబు దూబులు పనికిరావు.

మీరు నన్నెన్నుకోవాలి.

స్వయంవరమటండీ- పెళ్లిడు పిల్ల లేదే నా వద్ద. వేడుకుంటే పెళ్ళవుతుందండీ ఏ అందుకుందలో ఇస్తే అవధాన్లు సిద్ధపడతాడు.

దీనికేనటయ్యా ఇంత సంస్కృతం వెలిగించేవు- నా కింట్లో పలుకుబడి లేదు- ఏ పనయినా అడిగి చేయవలసిందేను. అది నే నొప్పుకోలేను అందుకోసం మళ్ళా పెళ్ళాడుతాను పిల్లనిస్తావా అని అడగడానికి బదులుగా ఎంత గుడిచుట్టూ తిరిగే వయ్యా! ఔను మరి కాస్త మల్ళిందా? అంటే ను-ఇప్పుడు తెలిసింది రాగా నే గుద్దు మానిందనడం-ఇవేని-అయితే అయ్యా మీ పేరును ఎదురుగా ఇంటో పెట్టడమన్నారు. ఇంకాకెలా అదెందుకు ఇంటావిడ బెదరించడానికా? ఇలాటివాళ్లుకు వాళ్ళు బెదర్రండోయ్.

ఎన్ని చెప్పినా మీ ధోరణే మీదీ? నేను చెప్పినది మీరు బోధపడలేదు-సరే సాయంత్రం ఊరిబయలుల మీటింగు పెడతాను-మీ రక్కడకు రండి.

నన్ను బెదరిస్తారేమిటి, మీటింగు నేనూ పెడతాను-అబ్బో! పులిమీసాలతో ఉయ్యాలలా? నా అజ్ఞలేండే పిట్టలు నీళ్ళు తాగవు వూళ్ళో కబడ్దార్-(అంటూ కచ్చ ఎగగడుతున్నాడు)

అభ్యర్థి లేచి-శాంతం వహించండి- బేసమయం లో వచ్చేను-మరొకప్పుడు వస్తాను-మీరు తొందరలో ఉన్నారు-గుడ్ బై.

అంహాం! గుడ్డిభాయిట వీడికి లోకం కనబడదు-అందరనూ గుడ్డిభాయీలంటాడు. రాం-రాం-ఈ మాట నీవా?


# కృష్ణవేణి సిరాలు




ఉల్లమలరఁ జేయు నల్లఁదనమునందు,
పరుగు తరుగు లేని పాళుఁదలను,
ఎదకు నింపుఁగూర్చు కృష్ణవేణిసిరాలు
పొదలు కృష్ణవేణి నదిని బోలి.

మద్రాసు, దక్షిణజిల్లాలకు డిస్ట్రిబ్యూటరు:
సి. ఆర్. తిరుమల్‌పాడ్,
141. గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు 1.


* ఆ ...